## కొత్తపల్లిగురించి ఓ పేజీ...

పూర్వం ఒక రాజుగారికి ఉన్న నలుగురు కొడుకులూ అప్రయోజకులయ్యారట. బహుశః తండ్రిగారి క్రమశిక్షణ మరీ ఎక్కువైపోయిందేమో, వాళ్లకి ఏం చెప్పినా అర్థం కావట్లేదు. తల్లిదండ్రులూ, అమాత్యులూ, గురువులూ ఏం చెప్పాలని నోరు తెరిచినా వాళ్ల చెవులు మూసుకుపోతున్నాయి. తెలివి తేటలకేమీ తక్కువ లేదు. ఉన్నదల్లా అప్రయోజకత్వమే.

చివరికి రాజుగారు విష్ణుశర్మ అనే పండితుడిని రావించి, ఆయన్ని గౌరవించి, తన కొడుకుల్ని చూపించి, "వీళ్లని మీరే తీర్చిదిద్దాల"ని వేడుకున్నారు.విష్ణుశర్మగారు 'సరే' అని వాళ్లని వెంటబెట్టుకెళ్ళారు. ఆరు నెలల్లో వాళ్లు నలుగురూ ప్రయోజకులై తిరిగి వచ్చారు!

విష్ణుశర్మ వాళ్లమీద వ్యాకరణ శాస్త్రాలనూ, వేదమంత్రాలనూ, క్షత్రియోచిత యుద్ధ విద్యల్నీ రుద్దలేదు. పుస్తకాలు ముందు పడేసి చదవకపోతే ఊరుకోనని ఉరమలేదు. కథలు చెబుతూ పోయాడు. ఆ కథలే రాజుగారి కొడుకుల్ని ప్రయోజకుల్ని చేశాయి. నీతి చంద్రికగానూ, పంచతంత్రంగానూ పేరొందాయి.

కథలు, ఆటలు, పాటలు వృధాపోవు. వాటిలో పిల్లలకు వాళ్లదైన ఒక ప్రపంచం దొరుకుతుంది. ఆ ప్రపంచంలో స్వేచ్ఛగా రెక్కలార్చుకుంటూ తిరిగి, వాళ్లు ఇతర ప్రాపంచిక విషయాల్ని సునాయాసంగా నేర్చుకుంటారు.

కథలు, ఆట పాటలు సేద తీరుస్తాయి. సేద తీరిన మనసులు ఊరట చెంది, మంచి మనుషుల్ని తయారు చేస్తాయి. సమాజంలో శాస్త్ర విషయాల్ని లోతుగా నేర్వాలంటే మనుషులకు వాటి పట్ల మక్కువ అవసరం. కళలు ఆ మక్కువని నిర్మిస్తాయి.

తెలుగు పిల్లలకు సంతోషాన్ని ఇచ్చేందుకుగాను మానవీయ స్పర్శ ఉన్న కథల్ని, ఆటపాటల్ని, విద్యా, విజ్ఞాన, వినోదాల్నీ పిల్లల స్వీయ దృక్పథంలో, బేషరతుగా అందించే ఉద్దేశంతో "కొత్తపల్లి" మీ ముందు నిల్చింది. తెలుగునాట పిల్లల సృజనను, వారి పఠనాశక్తిని ప్రోత్సహిస్తూ, వ్యాపారాపేక్షలేకుండా పిల్లల కోసమే నిలిచే మరిన్ని కొత్త పల్లెలు తయారయ్యేందుకు సాయపడటం మా అందరి అభిమతం.

కొత్తపల్లి పత్రిక ను ఎవరైనా స్వేచ్ఛగా ముద్రించుకోవచ్చు, పంచుకోవచ్చు, అచ్చైన కథల్ని మార్చి రాసుకోవచ్చు: కేవలం వాటి మూల కృతిని సదరు రచయితలకూ, "కొత్తపల్లి బృందం (http://kottapalli.in)" వారికీ, ఆపాదించాలి.

# కొత్తపల్లి

తెలుగు పిల్లల ఈ (e) మాసపత్రిక

సంచిక: 7 అక్టోబర్ 2009 సంపుటి: 2



# కొత్తపల్లి

## తెలుగు పిల్లల ఈ (e) మాస పత్రిక


సంచిక: 7 అక్టోబరు 2009 సంపుటి: 2

( http://kottapalli.in లోని e సంచికకు పుస్తక రూపం)


*ఈ సంచికలో. . . .*


స్వాగతం . . . 1

సత్యవ్రతుడు . . . 2

**పిల్లలు చెప్పిన కథలు:**

వెంట్రుకలు పూడిశినకథ . . . 5

బుడ్డోడి కథ . . . 10

ఇడ్లీ దోస . . . 12

రాజేష్ మంచితనం . . . 14

**పెద్దలు చెప్పిన కథలు:**

పిసినారి పిచ్చమ్మ . . . 18

దేవుడు విన్నాడు! . . . 21

ఉపకారం . . . 23

**అనువాద కథలు:**

కృతఘ్నత . . . 25

గోడలకు చెప్పుకోండి . . . 30

**పాటలు:**

పువ్వులు అందం . . . 32

చిలకా చిలకా రావే . . . 33

హిందూ ముస్లిం క్రైస్తవులు . . . 34

నేనొక జపాను బొమ్మను . . . 36

చుక్కల రాణులు . . . 37

భాషలన్ని వేరైనా భావమొక్కటే . . . 39

జోకులు . . . 40




బుడ్డోడి కథ



చిలకా చిలకా రావే



హిందూ ముస్లిం క్రైస్తవులు



దేవుడు విన్నాడు


కొత్తపల్లి పత్రిక క్రియేటివ్ కామన్స్ వారి లైసెన్సును అనుసరిస్తుంది! వివరాలకు సందర్శించండి:

http://creativecommons.org


## కొత్తపల్లి బృందం


**సారథ్యం:** సుబ్బరాజు

**ప్రధాన సంపాదకులు:** నారాయణ

**సంపాదక వర్గం:** మోహనయ్య, జయచంద్ర, మురళి.

**సాంకేతిక బృందం:** ఆనంద్, లక్ష్మి, లీల.

**చిత్రాలు:** అడవిరాముడు, అలివేలమ్మ, మంజు,సావిత్రి.

**రూపకల్పన:** సుచరిత, మంజూనాథ్.

**ఆర్థిక వ్యవహారాలు:** అలివేలమ్మ

**సహకారం:** ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.
టింబక్టుబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.
విజ్ఞాన స్కూల్, గుడిపాల, చిత్తూరుజిల్లా.


**సంవత్సర చందా:** 180/రూ.

చందాను పి.అలివేలమ్మపేరిట మనీఆర్డర్, డి.డి., చెక్కు రూపంలో కట్టవచ్చును. డి.డి., చెక్కులకు బ్యాంకు చార్జీలు కలపాలని మనవి.

**చందాలకై చిరునామా:** పి. అలివేలమ్మ, కొత్తపల్లి బృందం, C/o ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురంజిల్లా, 515 101.

**బ్యాంకు ద్వారా చందా కట్టడానికి వివరాలు:**

సి.ఎచ్. రాము, A/cNo:62079470871,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, శాంతినగర్ బ్రాంచి,
హైదరాబాద్. డబ్బు కట్టిన వివరాలను ఇమెయిలు/ఫోను/ ఉత్తరం ద్వారా కొత్తపల్లికి తెలియపరచగలరు.


**మా చిరునామా:**

కొత్తపల్లి ప్రచురణలు, C/o ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురంజిల్లా, 515 101.

ఇమెయిలు: teamkottapalli.in

ఫోను: 08559 240634


## కృతజ్ఞతలు


www.timbaktu.org

www.ubuntu.org

Infogami www.infogami.org

www.python.org

www.openoffice.org

www.unicode.org

www.baraha.com

www.audacity.org

www.gimp.org

www.scim.org

www.creativecommons.org

# జోకులు

## సిగ్గు

**టీచరు:** ఒరేయ్ వంశీ! నీకు కొంచెమైనా బుద్ధుండాలి. పదో తరగతిలోనే మూడేళ్ళ నుంచీ ఉంటున్నావు. ఏమనుకుంటున్నావురా నువ్వు?...

**వంశీ:** నాలుగేళ్ల నుంచీ మీరుకూడా పదో తరగతిలోకే వస్తున్నారు కదా సార్...

(సేకరణ: బాబు, టింబక్టు ఆఫీసు, చెన్నేకొత్తపల్లి.)

## గేటెందుకు?

ఇద్దరు స్నేహితులు మాట్లాడుకుంటున్నారు.

**రవి:** ఒరేయ్, రాజూ! రైలు వచ్చే ముందు గేటేందుకేస్తారో నీకు తెలుసారా?

**రాజు:** తెలీకేమిరా! వచ్చీ పోయే వాహనాలు రైలుకు గుద్దుకుంటాయనే....

**రవి:** ఆ ఒక్కదానికే కాదు. రైలు, అక్కడుండే రోడ్డు మీదికి వచ్చేయకుండా ఉంటుందనీ......

(సేకరణ: వి. విష్ణు, (9 వ త.), ప్రకృతిబడి.)

## నలుపు తెలుపు

**శాంతమ్మ:** ఏమ్మా కాంతమ్మా మా అన్నగారు ఇంతకు ముందు అంత నల్లగా ఉండేవారు. ఇప్పుడేమో బాగా తెల్లబడ్డారే!

**కాంతమ్మ:** ఏమీ లేదు వదినా, ఆయన ఇంతకు ముందు బొగ్గుగనిలో పనిచేసేవారు. ఇప్పుడు పిండిమరకు మారారు. అదీ సంగతి!!!

(సేకరణ: జి. సుచరిత, కొత్తపల్లి బృందం.)

## చీకటి రాతలు

**కొడుకు:** నాన్నా! మీరు చీకట్లోనైనా రాయగలరా?

**తండ్రి:** శుభ్రంగా రాస్తారా!

**కొడుకు:** అయితే ఈ కాగితం మీద సంతకం పెట్టండి చూద్దాము..

**తండ్రి:** ఇంతకూ ఆ కాగితం ఏమిట్రా?

**కొడుకు:** నా ప్రోగ్రెస్ రిపోర్టు నాన్నా..

**తండ్రి:** ఆఆఆఆ...

(సేకరణ: టి. శివకుమార్, (8 వ త.), ప్రకృతిబడి.)








# స్వాగతం

గతమాసం నుండి కొత్తపల్లి పత్రిక ముద్రిత ప్రతుల రూపం మార్చాం. పత్రిక వెడల్పు పెరిగింది, అక్షరాల కూర్పు కొంత మెరుగైంది. చదవటంలో సౌలభ్యం కోసం పేజీకి రెండు నిలువు వరసలు వచ్చాయి. బొమ్మల పరిమాణం పెరిగింది. ప్రతుల వెడల్పు పెరిగిన కారణంగా పాఠకులకు ఇకపై ఎక్కువ అంశాల్ని అందించేందుకు వీలవుతుంది.

పత్రికకోసం పూర్తిగా ఒపెన్ సోర్స్ ఉపకరణాల్నే వాడాలన్న కోరిక కొత్తపల్లికి ఇప్పటికి ఈ రూపాన్నిచ్చింది. ఆ విధంగా ఒపెన్ సోర్స్ కుటుంబపు సాంకేతికతకు కొత్తపల్లి పత్రిక ఒక దర్పణం అనుకోవచ్చు. వ్యాపారంకోసం కాకుండా కంప్యూటర్లనీ, సాంకేతిక నైపుణ్యాన్నీ ఇష్టంగా, అందరి కోసమూ వాడుతున్న వారందరికీ కొత్తపల్లి బృందం నమస్సులు. ఈ పత్రిక రూపాన్ని చూసి, ఏ ఒక్కరికి "*విండోస్‌ని వదిలి ఉబుంటులోకి మారదాం*" అనిపించినా మేం ధన్యులం.

మనం మామూలుగా అనుసరించే వ్యాపార విధానాలంత పాశవికమైనవీ, అమానవీయమైనవీ నిజానికి వేరే ఏమీ లేవు. మనుషుల సృజనకూ, వ్యక్తుల స్వేచ్ఛా సహజీవనాలకూ ఈ వ్యాపార ధోరణి ఎలా మంగళం పాడుతున్నదో తెలియజేస్తూ, ఆలోచింపజేసే రచన 'బుట్టలల్లే వాడు' ఈ మాసపు ప్రత్యేక కానుక. ఇది ఈనెల పత్రికకు అనుబంధంగా వస్తున్నది. ఈ మార్పులన్నిటిపైనా మీ అభిప్రాయాలను తప్పక తెలియజేయండి!



# సత్యవ్రతుడు

కొన్ని వేల సంవత్సరాల క్రితం సత్య వ్రతుడనే రాజు ఉండేవాడు. ఆయన గుణగణాలు, పరిపాలనా దక్షత తెలియనివారు లేరు. ఆయన ధర్మదీక్ష, కీర్తి ప్రతిష్ఠలు దేవలోకం వరకు వ్యాపించి ఉండేవి.

అటువంటి ఆ మహారాజు ఒకనాటి రాత్రి రెండవజామున రాజ్యపు దక్షిణద్వారం వద్ద పచార్లు చేస్తున్నాడు. ఆ సమయంలో ఎవరో ఒక దేవతా స్త్రీమూర్తి రాజ్యపు ప్రధాన ద్వారాన్ని దాటుకొని పోతూ కనబడ్డది ఆయనకు.

ఆయన ఆమెను ఆపి, గౌరవంగా "ఎవరు తల్లీ, నువ్వు? ఇంత రాత్రి సమయంలో రాజ్యాన్ని విడిచి ఎందుకు వెళ్తున్నావు?" అని అడిగాడు.

"రాజా, నేను ధనలక్ష్మిని. ఏ ఒక్కచోటా ఆగటం నా స్వభావంలో లేదు. అయినా ఇన్నేళ్లుగా నీ రాజ్యంలో నేను ఆగిపోయాను. ఇక ఆగను. వెళ్లేందుకు నన్ను అనుమతించు" అన్నది ఆమె.

మహారాజు "తల్లీ! నిన్ను ఆపటం నావల్ల ఎలాగూ





# భాషలన్ని వేరైనా భావమొక్కటే

గానం: శొంఠినేని నితిన్ గోపాల్, (3 వ త.), ప్రాథమిక పాఠశాల లింగారావుపాలెం, గుంటూరు జిల్లా.
సేకరణ: ఆనంద్, కొత్తపల్లి బృందం.



భాషలన్ని వేరైనా భావమొక్కటే
మతాలన్ని వేరైనా మనుషులొక్కటే
తత్వాలు వేరైనా ధర్మమొక్కటే
రాష్ట్రాలు వేరైనా రాజ్యమొక్కటే
॥ భాషలన్ని ॥

నదులతో గిరులతో నిండియున్నది
పాపాలు కడిగేటి పుణ్యభూమిది
ధర్మాధర్మాలన్ని తెలసిఉన్నవి
నీదేశ ఖ్యాతిని నిలుపు సోదరా
॥ భాషలన్ని ॥

ఈసీమ ఆసీమ ఎన్ని అయినా
తీరైన మా తల్లి దేశమొక్కటే
వేషాలు భేదాలు ఎన్ని తోచినా
వారూ వీరంతానూ భారతీయులే
॥ భాషలన్ని ॥

నక్షత్రాలు ఇరవయ్యేడు
నాణ్యముగా కనిపిస్తారు
చంద్రుని చుట్టు ఉండేవారు
చుక్కల భామలు వారు

ఎక్కడెక్కడో ఉంటారు
నిక్కి నిక్కి చూస్తుంటారు
తెల్లవారగనే వెల వెల బోతూ
వెళ్ళిపోతారు వారు

చుక్కల రాణులు చక్కనివారు
మక్కువ తోటి వస్తుంటారు
మనసు దోచే మణులుర వారు
మంద మందలుగ ఉంటారు





కాదు. సంతోషంగా వెళ్లు" అని ఆమెను సాగనంపాడు.

ఆమె అటు వెళ్లిందో, లేదో ఇటుగా ఒక దివ్యపురుషుడు బయలు దేరాడు బయటికి. "అయ్యా! మీరెవరు? ఎటు వెళ్తున్నారు?" అని అడిగాడు రాజు, ఆయనను.

"రాజా నేను దానాన్ని. ధనం ఉన్నచోట దానం ఉంటుంది. ధన సంపద లేని నీ రాజ్యం ఇప్పుడు నాకు న్యాయం చేయజాలదు. నేనూ ధనాన్ని అనుసరించాల్సిందే. నీ రాజ్యాన్ని విడిచి వెళ్లేందుకు నన్ను అనుమతించు" అన్నాడు ఆ దివ్యపురుషుడు.

"సంతోషంగా వెళ్లండి" అని సాగనంపాడు మహారాజు.

అంతలోనే మరొక దేవతామూర్తి బయటికి పోతూ కనబడింది ఆయనకు. "తల్లీ! నువ్వెవ్వరు? ఎందుకు నన్ను వదిలి పోతున్నావు?" అడిగాడు రాజు.

"రాజా! నేను కీర్తికాంతను. ధన సంపత్తీ, దానసంపదా లేని ఈ రాజ్యంలో నేను ఉండజాలను. నన్ను వెళ్లనివ్వు" అన్నది ఆ దేవతామూర్తి.

"సరేనమ్మా! నీ ఇష్టం వచ్చినట్లే కానివ్వు." అన్నాడు రాజు.

ఇంకొంత సేపటికి మరొక దివ్యమూర్తి బయటి దారి పట్టింది. రాజుగారు అడిగారు "స్వామీ! మీరెవ్వరు?" అని.

"రాజా! నేను శుభాన్ని. సంపదా, దానం, కీర్తి లేని ఈ రాజ్యంలో నేను ఉండీ ప్రయోజనం లేదు. అందువల్ల నేను వారిని అనుసరించి పోవటమే మంచిది. నన్ను క్షమించి, పోనివ్వు" అన్నాడా దివ్యమూర్తి. రాజుగారు శుభాన్నీ సాగనంపారు.

'ఇంకా ఏమి చూడాల్సి వస్తుందోనని రాజుగారు విచార పడుతుండగానే మరో దేవతామూర్తి బయటికి పోతూ కనబడ్డది. "తల్లీ! నువ్వెవ్వరు?" అని అడిగాడు సత్యవ్రతుడు.

"రాజా, నేను సత్యలక్ష్మిని. ధనలక్ష్మీ, దానపురుషుడూ, యశోలక్ష్మీ, సౌభాగ్యలక్ష్మీ నిన్ను విడిచి వెళ్ళిపోయారు. ఇక నీకు నా అవసరం ఉండదని, నేనూ పోనెంచాను. నాకూ

అనుమతినివ్వు" అన్నది సత్యం.

రాజుగారు వెంటనే ఆమె పాదాలపై పడి " తల్లీ! నీకు ఆ అవసరం ఏమున్నది? వేరే ఏ సంపదనూ నేను కోరలేదు వారంతట వారు వచ్చారు; వారంతట వారు వెళ్ళారు. కానీ తల్లీ, నేను నీ పూజారిని. సత్యాన్ని కోరి, సత్యం కోసమే జీవించే నన్ను వదిలి వెళ్లటం నీకు భావ్యం కాదు. నన్ను వదిలి వెళ్ళకు!" అన్నాడు.

సత్యం సంతోషపడింది. సరేలెమ్మన్నది. తిరిగి రాజ్యంలోకి వెళ్లిపోయింది.

రాజుగారు నిట్టూర్చారు. సూర్యోదయం కాబోతున్నది. రాజుగారు కూడా వెనుదిరిగి తమ మందిరానికి పోబోతున్నారు అంతలోనే ఒక దివ్యమూర్తి ఈమారు ఆమె ప్రధాన ద్వారం గుండా రాజ్యంలోనికి ప్రవేశిస్తూ కనబడింది; చూడగా, ఆమె ధనలక్ష్మి! "ఏం తల్లీ! మళ్ళీ వస్తున్నావు?" అడిగారు రాజుగారు.

"అవును సత్య వ్రతా! సత్యం లేనిచోట నేనూ ఉండలేను. అందుకే తిరిగి వస్తున్నాను" అన్నది ధనలక్ష్మి.

అంతలోనే దానపురుషుడు, ఆపైన యశోలక్ష్మి, సౌభాగ్యలక్ష్మి ఒకరి తరువాత ఒకరు తిరిగి వచ్చారు రాజ్యానికి.

మళ్లీ రాజ్యం కళకళలాడింది.

ఉపనిషత్తులలోని ఈ కథ, సత్యం ఎంత గొప్ప సంపదో వివరిస్తున్నది. అన్ని విషయాల్లోనూ నిజం చెప్పగల్గటం అన్నది నిజంగానే గొప్ప సంపద. ప్రపంచంలో మనకు అబద్ధమే రాజ్యమేలుతున్నట్లు అనిపిస్తుంది కానీ, అంతిమంగా నిలిచేది సత్యమే, సందేహం లేదు. సత్యాన్ని జీవితంలోకి ఆహ్వానించి, అడుగడుగునా నిజాన్నే ఆయుధంగా మలచుకోవాలని నేర్పిన గాంధీజీని ఓసారి తలచుకొని, ఆ స్ఫూర్తితో మన జీవితాల్లో నిజం పాలు ఇంకొంత పెంచుకుందాం. నిజం చెబుదాం; వాస్తవంగా బ్రతుకుదాం. ఏమంటారు?

ధన్యవాదాలతో,
కొత్తపల్లి బృందం.





# చుక్కల రాణులు



రచన: ఆచార్య యం.కె. దేవకి, తెలుగు విభాగము, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం.
స్వరకల్పన: బి. మోహనయ్య, ఉపాధ్యాయులు, గానం: యు. రేణుక, (8 వ త.), యం. రోజ, (9 వ త.).
డప్పు: పి. పోతులయ్య, (8 వ త.), ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.



చుక్కల రాణులు చక్కనివారు
మక్కువతోటి వస్తుంటారు
మనసు దోచే మణులురవారు
మంద మందలుగ ఉంటారు

తారలు వారు తక్కువవారు
తీరు తీరులుగ ఉంటారు
నింగిని మెరిసే తళుకు బెళుకులు
నంగి నంగిగా వస్తారు

చిన్నా చితక పెద్దాపరక
చెకుముకి రాళ్ళురవారు
కన్నుగీటి కవ్వించేటి
కలువ భాములురవారు

# నేనొక జపాను బొమ్మను

గానం: S.K. ఫాతిమా, K. దివ్య, S.K. కరిమూన్, (3 వ త.), ప్రాథమిక పాఠశాల, లింగారావుపాలెం, గుంటూరు జిల్లా. సేకరణ: ఆనంద్, కొత్తపల్లి బృందం.



నేనొక జపాను బొమ్మను
జపాను నుండి వచ్చాను
అక్కడి పురుషులు స్త్రీలంతా
చింగ్ చాంగ్ చింగ్ చాంగ్ అంటారు

నేనొక ఆంధ్రా బొమ్మను
ఆంధ్రా నుండి వచ్చాను
అక్కడి పురుషులు స్త్రీలంతా
బాగున్నారా అంటారు

నేనొక ఇంగ్లాండ్ బొమ్మను
ఇంగ్లాండ్ నుండి వచ్చాను
అక్కడి పురుషులు స్త్రీలంతా
హౌ డు యు డు అంటారు.





# వెంట్రుకలు పూడిశిన కథ

'వెంట్రుకలు మన జీవితంలో అంత విలువైనవా' అని ఆశ్చర్యం కలుగుతుంది ఈ కథని చదివితే. రాజుగారు భార్యల్ని వెంట్రుకలు లేవని తరిమెయ్యటం చూస్తుంటే ఓ పక్క నవ్వూ, ఓ పక్క విచారమూ కల్గుతుంది, చదవండి.

సేకరణ: యువశ్రీ (5 వ త.), విజ్‌డమ్ స్కూల్, గుడిపాల, చిత్తూరుజిల్లా.

ఒక ఊళ్లో ఒక రాజంట. ఆ రాజుకు ఇద్దరు భార్యలంట. ఒకటో భార్యకేమో ఒక వెంట్రుకంట. రెండో భార్యకేమో రెండు వెంట్రుకలంట.

ఎక్కువ వెంట్రుకలున్న భార్య కావాలని రాజు, రెండు వెంట్రుకలున్న భార్యను ఉంచుకొని, ఒక వెంట్రుకున్న భార్యను పంపించేశాడంట.

ఒకటో భార్య పోతావుంటే చీమ ఎదురయ్యిందంట. "చీమా! చీమా! మా అవ్వోళ్ల ఇళ్లు చూపి నాకు?" అని అడిగిందంట.

అప్పుడు చీమ "మీ అవ్వోళ్లింటికి



పొయ్యే దారి చూపిస్తాను, కానీ నువ్వు నన్ను తొక్కకుండా పోతానంటేనే నేను నీకు చూపిస్తాను" అని చెప్పిందంట.

"సరేలే" అని తొక్కకుండా పోయిందంట. ఆపైన చీమ చూపించిన దారిలో పోతున్న రాణికి ఏనుగు అడ్డమొచ్చిందంట.

"ఏనుగూ! ఏనుగూ! నాకు మా అవ్వోళ్ల ఇళ్లు చూపిస్తావా ?" అంటే, "తప్పిపోయిన నా పిల్లను తెచ్చి నాదగ్గర వొదిలితే నేను నీకు మీ అవ్వోళ్ల ఇంటికి పొయ్యేదానికి దారి చూపిస్తా"ననిందంట ఏనుగు.

`సరే'నని రాణి దాని పిల్లను తెచ్చి వదిలిందంట. అప్పుడు ఏనుగు దారి చూపిందట. ఆ దారెంబడి పోతూవున్న రాణికి ముద్దబంతి పూలు కనిపించినాయంట.

అప్పుడు రాణి ముద్దబంతి పూలను అడిగిందట "ముద్దబంతీ! ముద్దబంతీ! నాకు మా అవ్వోళ్ల ఇల్లు చూపిస్తావా?" అని.

అప్పుడు ముద్దబంతి "నన్ను కోసుకుని పోయి , దేవుని దగ్గర పెడితే చూపిస్తాను" అని చెప్పిందంట.

"సరే"లెమ్మని కోసుకొని పోయి దేవుడిదగ్గర పెట్టిందంట రాణిగారు. పెట్టి అక్కడున్న దేవుణ్ణి అడిగిందంట రాణి "దేవుడా! దేవుడా! నాకు మా అవ్వోళ్ల ఇళ్లు చూపించవా?" అని.

"నాకు పూజ చెయ్యి" అన్నాడంట దేవుడు."సరే"నని పూజచేసిందంట ఒక వెంట్రుకున్న రాణి.

అప్పుడు దేవుడు తన గుడిపక్కనే ఉన్న అవ్వోళ్ల ఇంటిని రాణికి చూపించినాడంట.

రాణి అక్కడికి పోయి, అవ్వతో "అవ్వా! అవ్వా! నా మొగుడు నాకు ఒకటే వెంట్రుకుందని నన్ను పంపించేశాడవ్వా. అందుకని నేనేం చెయ్యాలి?" అని అడిగిందంట.

అప్పుడు అవ్వ రాణితో "నేను నీకొక నిమ్మకాయను ఇస్తాను. నువ్వు దాన్ని గట్టిగా పట్టుకొని కోనేట్లో మునుగు. అప్పుడు నీకు వెంట్రుకలొస్తాయి. కానీ నువ్వు దాన్ని కిందొదలద్దు. వొదిలేస్తే నీకు ఉండే వెంట్రుక కూడా పూడుస్తుంద"ని చెప్పిందంట.

"సరే"లే అని, అవ్వ ఇచ్చిన ఆ







మనుషులంతా ఒకటై ముందుకు సాగుదాం విద్వేషం ఎందుకు
మానవతే మన మతమని చాటి మతోన్మాద భరతం పడదాం "హిందూ"

# హిందూ ముస్లిం క్రైస్తవులు



గానం: ఎ.గాయిత్రి, (9 వ త.) యు.రేణుక, (8 వ త.).
డప్పు: పి.పోతులయ్య, (8 వ త.), ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.

హిందూ ముస్లింక్రైస్తవులు ఎవరైతేనేం మానవులే
జీవన సమరపు గమనంలో అలుపు ఎరుగని యాత్రికులే "హిందూ"

మసీదు, చర్చి, మందిరము హృదయంకన్నా గొప్పవా
కలవో శిలవో కలవో లేవో ఈ ప్రశ్నకు జవాబు చెప్పావా "హిందూ"

వర్షించు మేఘమాల స్పర్శించే చిరుగాలి
ఎండ వెన్నెల పారేనీరు కులమని మతమని వివక్ష చూపవు "హిందూ"

కళ్లముందే సత్యం ఉంది ప్రకృతిలో సమభావం ఉంది
తెలిసి తెలిసి మారణహోమం రగిలించుటలో స్వార్థం ఉంది "హిందూ"

భారతావని కూల్చేటందుకు మనిషిని మనిషే చీల్చేటందుకు
స్వార్థ రక్కసి చేతుల్లోన మతమనేదే మారణయుద్ధం "హిందూ"





నిమ్మకాయను గట్టిగా పట్టుకుని నీళ్లల్లో మునిగిందంట రాణి.



లేచి చూసుకుంటే వెంట్రుకలు పొడుగ్గా వచ్చున్నాయంట. అప్పుడు ఆ రాణి భర్త దగ్గరికి పోయిందంట.

పోతే ఒకటో భార్యకు ఎక్కువ వెంట్రుకలున్నాయని, ఆమెను ఉండమని, రెండు వెంట్రుకలున్న రెండవ భార్యను పంపించేశాడంట రాజు.

రెండో రాణి పోతావుంటే ఆమెకు చీమ కనిపించిందంట. అప్పుడు రెండో రాణి, చీమతో "చీమా! చీమా! నాకు మా అవ్వోళ్ల ఇల్లు చూపించవా?" అని అడిగిందంట.

"సరే, చూపిస్తాలేగానీ, నువ్వు నన్ను తొక్కకుండా పోవాలి మరి" అని చెప్పిందంట చీమ.

కానీ రాణి దాన్ని తొక్కి పోయిందంట. అప్పుడు చీమ "ఫో నేను చూపియ్యను గాని" అని అనిందంట.

రాణి ఇంకా ముందుకు పోతావుంటే ఏనుగు ఎదురొచ్చిందంట. "ఏనుగూ! ఏనుగూ! నాకు మా అవ్వోళ్ల ఇల్లు చూపించవా?" అని అడిగిందంట.

అప్పుడు ఏనుగు "చూపిస్తానుగాని, ముందు నువ్వు తప్పిపోయిన నా పిల్లను చూపించవా?" అని అడిగిందంట.

అప్పుడా రాణి ఏనుగును తనతోపాటు ఎక్కడికో తీసుకెళ్లి వదిలేసిందంట. అప్పుడు ఆ ఏనుగు "నేను నీకు ఏమీ చూపించను పో" అని అనిందంట.

రాణి ఇంకా ముందుకు పోతావుంటే ఒక ముద్దబంతి కనిపించిందంట. అప్పుడు రాణి ఆ ముద్దబంతితో "ముద్దబంతీ! ముద్దబంతీ! నాకు మా అవ్వోళ్ల ఇల్లు

చూపించవా?" అని అడిగిందంట.

అప్పుడు ముద్దబంతి "నువ్వు నన్ను కోసుకుని పోయి దేవుని దగ్గర పెడితే నేను నీకు సాయం చేస్తాను" అని చెప్పిందంట.

అప్పుడు రాణి ఆ ముద్దబంతి చెట్టును రెండుగా ఇంచి, బాగా మొత్తిందంట. ఆ తరువాత ముందుకు పోయిన రాణికి దేవుడిగుడి కనబడిందంట.

గుళ్ళోకి పోయి "దేవుడా! దేవుడా! నాకు మా అవ్వోళ్ల ఇల్లు చూపించవా?" అని అడిగితే, దేవుడు "నాకు పూజ చేస్తే నేను నీకు సాయం చేస్తా"నన్నాడట.

అప్పుడా రాణి దేవుణ్ణి తన్నేసి పోయిందంట. అట్లా పోతున్న ఆ రాణికి అవ్వోళ్ల ఇల్లు కనిపించిందంట.

అక్కడున్న అవ్వ దగ్గరకు పోయి "అవ్వా! అవ్వా! ఒకటో భార్యకు పూర్తిగా వెంట్రుకలొచ్చేటట్లు చేస్తివికదా! నాకు కూడా వెంట్రుకలొచ్చేటట్లు చెయ్యవ్వా?" అని అడిగిందంట.

అప్పుడా అవ్వ ఒక నిమ్మకాయను ఇచ్చి, "పోయి, ఈ నిమ్మకాయను చేతిలో గట్టిగా పట్టుకుని కోనేట్లో మునుగు. అప్పుడు నీకు బాగా వెంట్రుకలొస్తాయి. కానీ నువ్వు మునిగున్నప్పుడు నిమ్మకాయను మాత్రం వొదిలేయొద్దు" అని చెప్పిందంట.

"సరే"నని పోయి కోనేట్లో మునిగిన ఆ రాణి, నీళ్లలో అవ్విచ్చిన ఆ నిమ్మకాయను వొదిలేసిందంట. అప్పుడా రాణికి ఉన్న రెండు వెంట్రుకలు కూడా పూడ్చినాయంట.

"ఉన్న వెంట్రుకలు కూడా పోయెనే" అని ఏడ్చుకుంటూ పోయి ఒక కొబ్బరి చెట్టు కింద కూర్చుందంట రెండోరాణి.

అప్పుడు ఆ కొబ్బరిచెట్టులో ఉన్న టెంకాయ ఒకటి పైనుండి వచ్చి రాణి గుండు మీద పడిందంట.

పాపం! తల పగిలినంత పనైందంట రాణికి. ఏడ్చుకుంటూ మళ్లీ అవ్వ దగ్గరకు పోయి "అవ్వా! నా తలమీద ఒక పుచ్చిపోయిన టెంకాయ పడిందవ్వా!" అని చెప్పిందంట.

అప్పుడు అవ్వ ఆ టెంకాయ లోపలున్న బూజును తీసుకుని నీ గుండుకు పూసుకో"





# చిలకా చిలకా రావే

గానం: గుంటూరు జిల్లా, లింగారావుపాలెం గ్రామపు ప్రాథమిక పాఠశాల విద్యార్థి.

సేకరణ: ఆనంద్, కొత్తపల్లి బృందం.

చిలకా చిలకా రావే

ఇవిగో పళ్ళు తినవే

రానూ రానూ దగ్గరకు

వస్తే నన్ను పట్టేస్తావ్

పంజరంలో పెట్టేస్తావ్



# పువ్వులు అందం

గానం: K. దీవెన, J.సుమలత, Y.సుధ, (5 వ త.), ప్రాథమిక పాఠశాల, లింగారావుపాలెం, గుంటూరు జిల్లా.
సేకరణ: ఆనంద్, కొత్తపల్లి బృందం.



పువ్వులు అందం     నవ్వులు అందం
నవ్వులొలికే బాలలు ఎంతో అందం
తోటలు అందం     బాటలు అందం
బాటల మలుపు కోటలు ఎంతో అందం

పువ్వులు అందం     నవ్వులు అందం
నవ్వులొలికే బాలలు ఎంతో అందం
చెరువులూ అందం     తరగలూ అందం
తరగలపైన కలువలు ఎంతో అందం

పువ్వులు అందం     నవ్వులు అందం
నవ్వులొలికే బాలలు ఎంతో అందం
నేల అందం     నింగి అందం
నింగిపైన చంద్రుడు ఎంతో అందం
పువ్వులు అందం     నవ్వులు అందం
నవ్వులొలికే బాలలు ఎంతో అందం





అని చెప్పిందంట. అప్పుడు రాణి ఆ బూజును తీసుకుని గుండుకు పూసుకున్నదట.

అప్పుడు ఆమె తలమీద కొన్ని తెల్ల వెంట్రుకలొచ్చాయంట. అప్పుడా రాణి రాజుదగ్గరకు పోయిందంట.

కానీ రాజు, "నాకు తెల్లవెంట్రుకల భార్య వొద్దు. నల్ల వెంట్రుకల భార్యనే కావాలి" అని రెండో భార్యను పంపించేశాడంట.

*****

జోకులు

## నాన్న తప్పు

**టీచరు:** ఒరేయ్ రవీ, ఏంట్రా అన్నీ తప్పులే రాసుకొచ్చావు నువ్వు?

**రవి:** టీచర్.. అవన్నీ మా నాన్న చేసినవే అయ్యుంటాయి టీచర్.

## ఎక్కడి తాత!

**పిల్లాడు:** సార్! ఇక్కడ ఓ దొంగవెధవ మా తాతగారిని కాల్చేస్తానన్నుంటున్నాడు సార్! మీరు త్వరగా వచ్చి ఆయన్ని కాపాడండి....

(ఓ రెండు గంటల తరువాత)

**పోలీస్:** ఎక్కడ ఆ దొంగ? ఎక్కడ మీ తాత?

**పిల్లాడు:** దొంగ మాత్రం తెలీదండి. మా తాత స్మశానంలో ఉన్నాడండి.

(సేకరణ: యం. చంద్రశేఖర్, (9 వ త.), ప్రకృతిబడి.)

*****

# బుడ్డోడి కథ



సేకరణ: బి.చంద్ర, (4 వ త.), టింబక్టుబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.



ఒక ఊళ్లో ఒక అవ్వ ఉండెనంట. ఆ అవ్వ ఒకసారి కూరగాయలు కోస్తావుంటే దాండ్లలో నుంచి ఒక బుడ్డోడు వొచ్చినాడంట.

వొచ్చి "అవ్వా! అవ్వా! నేను పోయి రాజు బిడ్డను పెళ్లిచేసుకుంటానవ్వా" అని అడిగినాడంటవాడు.

"నీకు రాజుబిడ్డొద్దులేరా" అన్నదంట అవ్వ.

"లేదు, నేను రాజుబిడ్డనే చేసుకుంటాన"న,వాడుబయలుదేరిపోయినా డంట. పోతావుంటే వాడికొక వాగు అడ్డం వచ్చిందంట.

"ఓహో! నాకు అడ్డం వచ్చావా నువ్వు" అని వాడు వంగి ఆ వాగులోని కొన్ని నీళ్లను నోట్లోకి తీసుకున్నాడంట. అంతే వాగంతా బుడ్డోడి నోట్లోకి వచ్చేసిందంట.

ఏటిని నోట్లో దాచుకుని ముందుకు పోతున్న బుడ్డోడికి పిల్లులు అడ్డం వచ్చాయంట. పిల్లులనన్నింటినీ పట్టుకుని ఒక చెవిలో వేసుకుని, ముందుకు పోసాగినాడంట బుడ్డోడు.

ఈసారి వాడికి గద్దలడ్డం వచ్చినాయంట. సరే ఉండండని గద్దలనన్నింటినీ కూడా పట్టుకుని ఇంకో చెవిలో వేసుకుని పోయాడంట వాడు. పోయి, పోయి





లేకుండా తిరగటం మొదలెట్టింది.

అలా మెల్లగా ఊరి చివరి వరకూ చేరుకున్నది ఆమె. అక్కడ ఆమె కొక పాడుబడ్డ ఇల్లు కనపడింది. దాని కప్పు ఇది వరకే కూలిపోయింది.

ఇప్పుడు దానికి నాలుగు గోడలు తప్ప మరేమీ లేవు. ఆమె నడుచుకుంటూ ఆ ఇంట్లోకి పోవటమైతే పోయింది కానీ, అక్కడికి వెళ్లాక అకస్మాత్తుగా ఆమెను ఒంటరితనం ఆవహించింది. దు:ఖం ముంచుకొచ్చింది.

ఇక తన బాధల్ని తనలో ఉంచుకోవటం వీలుకాలేదు ఆమెకు. ఇప్పుడు వాటిని ఎవరో ఒకరికి వినిపించాల్సిందే.

అందుకని ఆమె తనకు ఎదురుగా ఉన్న గోడకు తన మొదటి కొడుకు గురించి చెప్పుకోవటం మొదలెట్టింది.

వాడు తననెంత కష్టపెట్టాడో చెప్పుకుని, పెద్దగా ఏడ్చి, చివరికి ముగించేసరికి, ఆ గోడ ఆమె బాధల బరువుని మోయలేక నిలువునా కుప్పకూలిపోయింది. ముసలవ్వ శరీరం, మనసూ కొంత తేలికపడ్డాయి.

ఆ తర్వాత అవ్వ రెండవ గోడ వైపుకు తిరిగి తన పెద్దకొడుకు భార్య తనను ఏమేం చేసిందో చెప్పుకున్నది. ఆగోడా కుప్పకూలింది.

అవ్వ ఇంకొంచెం తేలికైంది. ఇలా ఆమె తన రెండో కొడుకు గురించి చెప్పుకునేసరికి మూడో గోడ కూడా పగిలిపోయి రాసిపోసియినట్లు నేలరాలింది.

ఆమెకు రెండో కోడలిమీద ఉన్న ఫిర్యాదుల బరువుకి తాళలేక నాలుగో గోడ కూడా ముక్కలు చెక్కలై పోయింది.

అలా బరువంతా తగ్గాక ముసలమ్మ శరీరమూ, మనసూ రెండూ కుదుట పడ్డాయి.

ఆ గృహ శకలాల మధ్య నిలబడి చూసుకుంటే, నిజంగానే, గడ్డుకాలంలో ముసలమ్మ పెరిగిన బరువంతా తగ్గి, ఆమె మునుపటి మాదిరే సన్నగా తయారైంది.

అప్పుడామె మళ్లీ ఇంటికి పోయింది తేలికైపోయి. అర్థమైందా, మీకూ కష్టాలుంటే గోడలకు చెప్పుకోండి!

*****




# గోడలకు చెప్పుకోండి!

*మూలం:* 'Folktales From India' by A. K. Ramanujan లోని 'Tell It to the Walls' అనే తమిళ జానపదకథ. *అనుసరణ:* నారాయణ, కొత్తపల్లి బృందం.

పేద, ముసలి, విధవరాలు ఒకావిడ తన ఇద్దరు కొడుకులు, ఇద్దరు కోడళ్ల పంచన జీవిస్తుండేది. వాళ్లు నలుగురికి నలుగురూ ఆమెను వేధించుకు తినేవాళ్లు.

ఆమె కష్టాలన్నీ చెప్పుకునేందుకు కూడా ఎవరూ లేరు. ఇక అలా ఆమె తన బాధల్ని తనలోనే దాచుకొనీ, దాచుకొనీ లావెక్కడం మొదలుపెట్టింది.

ఇప్పుడు ఆమె కొడుకులు, కోడళ్లకు ఆమెను ఎగతాళి చేసేందుకు ఒక సాకు దొరికింది. వాళ్లు ఆమె భారీకాయాన్ని, అది రోజు రోజుకూ ఇంకా పెరగటాన్ని సాకుచేసుకొని, ఆమెకు పెట్టే తిండినీ తగ్గించారు!

ఒకరోజున, ఇంట్లో వాళ్లంతా ఎక్కడికో బయటికి పోయినప్పుడు, తన బాధని మరచేందుకని ఆమె ఊరిలోకి వచ్చి గమ్యం





చివరికి రాజుగారిళ్లు చేరినాడంట బుడ్డోడు.

రాజుదగ్గరకు పోయి "రాజా! రాజా! నేను నీ బిడ్డను పెళ్ళిచేసుకుంటానన్నాడంట రాజుతో.

బుడ్డోడన్న ఆ మాటలువిన్న రాజుకు కోపమొచ్చిందంట.

"ఏరా! వేలెడు లేవు, నీకు నాబిడ్డ కావాలా" అని భటులను పిలిచి, వీన్ని మంటలలో వేయండని చెప్పాడంట రాజుగారు. భటులు బుడ్డోడిని పట్టుకుని పోయి మంటలలో పడేసినారంట.

అప్పుడు బుడ్డోడు తను నోట్లో దాచుకున్న ఏటిని మంటలమీదికి వొదిలాడంట. నీళ్లన్నీ మంటలనార్పేశాయంట. ఈసారి బుడ్డోడిని ఎలకల గదిలో పడేయమన్నాడంట రాజుగారు.

ఎలుకల గదిలో పడిన బుడ్డోడు పిల్లులను బయటికొదిలాడంట. పిల్లులు ఎలకలన్నింటినీ తినేశాయంట.

ఎలుకలనుంచి తప్పించుకున్న బుడ్డోడిని పాముల గదిలో తోసెయ్యమన్నారంట రాజుగారు.

పాముల గదిలోకి గద్దలనొదిలాడంట బుడ్డోడు. గద్దలన్నీ పాములను తినేశాయంట.

పాములనుంచీకూడా తప్పించికున్న బుడ్డోడు చాలా శక్తిమంతుడేనని తన కూతురుని బుడ్డోడికిచ్చి పెళ్లిచేశారంట రాజుగారు.

రాకుమారిని పెళ్లిచేసుకున్న బుడ్డోడు, వెనుదిరిగి తన ఊరికి పోతూ పోతూ దారిలో వాడు పట్టుకున్న , వాగునూ, పిల్లులనూ, గద్దలనూ వాటి స్థానాలలో వదిలేసి ఇంటికి పోయి సుఖంగా కాలం గడిపాడంట!!!!

*****

# ఇడ్లీ - దోస

సేకరణ: నినిష, (2 వ త.), విజ్‌డమ్ స్కూల్, గుడిపాల, చిత్తూరు జిల్లా.

ఒక ఊర్లో ఒక రాజంట. ఆ రాజు ఒక పనిమనిషిని పిలుచుకొని వచ్చినాడంట. ఆ పనిమనిషికి ఒకే ఒక వంటకం చేయడమొచ్చుంట. అదేమంటే `ఇడ్లీ'.

రాజుగారికి ఆమె ప్రతిరోజూ ఇడ్లీలే చేసిపెట్టేదంట. ఆమె చేసే ఆ ఇడ్లీలు తినీ తినీ రాజుగారికి విసుగొచ్చిందంట.



ఒకనాడు ఆయనకు కోపం వచ్చి, "రోజూ ఇదే వండితే నేనెట్ల తినేది? నువ్వు రేపు ఏదైనా కొత్తది చేయకపోతే మాత్రం నేను నిన్ను చంపేస్తా!" అని చెప్పినాడంట.

పనిమనిషికేమో ఇంకోటి చేసేది రాక, ఏమీ తోచక దిగాలుగా కూర్చున్నదంట. `ఏమి చేసేదా', అని దానిమీదే ఆలోచిస్తూ, నీళ్లు తాగుదామని ఒక చెంబుడు నీళ్లు తీసుకున్నదట. ఏడనో మనసు పెట్టి ఆలోచిస్తున్న ఆమె, ఆ చెంబును సరిగా పట్టుకోకపోయుండి, అది జారి, కిందుండే ఇడ్లీ పిండి గిన్నెలో పడిపోయిందంట. ఇడ్లీపిండంతా నీళ్లు నీళ్లుగా అయిపోయిందంట.

ఏం చెయ్యాలో తోచక, `ఏమైతే అది కాన'ని ఇంకో చెంబుడు నీళ్లు తీసుకుని వాటినికూడా





మంచిమనిషి తన కథను మళ్లీమళ్లీ రాజుగారితో చెప్పుకున్నాడు. బావిలోంచి తను సింహాన్నీ, పామునీ, కంసాలినీ, మంగలినీ ఎలా బయటికి లాగాడో చెప్పాడు.

కావాలంటే కంసాలినీ, మంగలినీ సాక్షులుగా పిలిపించి అడగమన్నాడు.

అయితే కంసాలీ, మంగలి తాము అస్సలు ఈ మనిషినే చూడలేదని బొంకారు! ఇక సింహం వచ్చి స్వయంగా చెబితే తప్ప, వేరే మార్గం లేదనిపించింది మంచి మనిషికి. కానీ సింహం ఎలాగ, వచ్చేది?

అయితే అతను అలా అనుకునే సమయానికే నగరమంతటా సింహగర్జనలు వినిపించాయి.

సింహం తన స్నేహితులనందరినీ వెంటబెట్టుకొని మనిషిని కాపాడటం కోసం వచ్చేసింది, రాజుతో సహా నగరవాసులందరూ భయకంపితులై పోయేటట్లు! 'ఈ మనిషి నిజమే చెబుతున్నాడ'ని రాజుకు విశ్వాసం కలిగిన తరువాత, సింహాలు ఠీవిగా నడుచుకొని అడవిలోకి వెళ్లిపోయాయి.

రాజుగారు మంగలికీ, కంసాలికీ శిరచ్ఛేద శిక్ష విధించారు! మంచి మనిషిని సన్మానించి సాగనంపారు!

ఆంధ్ర, తమిళనాడులు రెండింటిలోనూ ప్రచారంలో ఉన్న ఈ కథ మనుషుల దుర్గుణాల్ని నిరసిస్తున్నట్లు తోస్తుంది.

కథలో అసహజత్వం ఎలా ఉన్నా, ఈ కథ చదివిన వాళ్లలోని మంచితనాన్ని నిస్సందేహంగా స్పృశిస్తుంది!

*****

జరుపుతారనగా, మంచిమనిషికి ఇక నిద్ర పట్టలేదు. `ఏదో ఒకటి చేసి ప్రాణాలు కాపాడుకోవాలి ఏం చేయాలి' అని ఆలోచిస్తూండగా, అతనికి పాము గుర్తుకు వచ్చింది.

అతను తలుచుకోగానే పాము, ఎలా వచ్చిందో ఏమో, అతనిముందు ప్రత్యక్షమై `ఏం చేయాలి, చెప్పు' అన్నది. మంచిమనిషి దానికి జరిగినదంతా చెప్పాడు.



"ఆ దుర్మార్గుల్ని బయటికి లాగొద్దని నీకు ఆనాడే చెప్పాను. చూడు, ఇప్పుడేం జరిగిందో! అయినా నువ్వు కష్టకాలంలో నాకు సాయం చేశావు గనక, నిన్నూ ఈ కష్టాల్లోంచి గట్టెక్కిస్తాను. నేను వెళ్లి రాణిగారిని కరుస్తాను. నువ్వు విషాన్ని విరిచేస్తానని రాజుగారికి కబురు పంపు. మిగతాదంతా నేను చూసుకుంటాను" అన్నది పాము.

ఆ రాత్రే రాణిని పాము కరిచి ఆమె బాధగా తన్నుకులాడటం మొదలైంది. రాజుగారు వైద్యులకోసం కబురంపారు. ఆలోగా సమయం అయిపోయింది.

మంచివాడికి శిక్ష అమలు జరపబోతూ `చివరి కోరిక ఏమిటని' అడిగితే, అతను రాణిని కాపాడతానన్నాడు.

వెంటనే రాజుగారి దగ్గరికి తీసుకెళ్లారు అతన్ని. రాజుగారి అనుమతితో అతను రాణిగారి మందిరంలోకి రాగానే, పాము ప్రత్యక్షమై, రాణి గారి గాయం వద్ద నోరుపెట్టి విషాన్నంతా వెనక్కు లాక్కున్నది! రాణిగారి బాధ మటుమాయం! రాజుగారు సంతోషించారు.

కానీ తన కుమార్తెను చంపినవాడి పట్ల ఆయన కోపం పోలేదు. అయితే ఆయన మంచివాడి సేవ వల్ల కొంచెం మెత్తబడ్డాడు.








ఇడ్లీ పిండిలో పోసేసిందట ఆ పనామె. ఇడ్లీ పిండంతా ఇంకా నీళ్లగా అయిపోయిందంట. వంట చేసే సమయం అయింది.

పొయ్యి వెలిగించి పొయ్యి మీద ఒక చదునైన వెడల్పాటి పెనం పెట్టి మండించిందట.

అప్పటికే వంట సమయం దాటి పోయిందంట. రాజుగారు ఆకలితో, `ఏమిటీ వంటమనిషి! ఎంతకీ వంటచేసుకరాలేద'ని వంటగదికే పోయినాడంట.

వంట గదిలోకి పోయి చూసిన ఆయనికి పనిమనిషి కొంచెం కొంచెంగా కాకుండా "దోసెడు" పిండి తీసుకుని పెనం మీద పోస్తూ కనిపించిందంట.

కాసేపటికి ఆమె వాటిని తీసుకెళ్ళి రాజుగారికి పెట్టిందంట. చాలా కాలానికి ఓ కొత్త వంటను అదీ ఆకలితో తిన్న రాజుగారికి, అది నచ్చిందంట.

అప్పుడు ఆయన పని మనిషిని `ఇదేమిట'ని అడిగాడంట.

దాని పేరు తనకు తెలియదని పని మనిషి చెప్పడంతో, రాజుగారు దానికి `దోస'అని పేరు పెట్టాడంట!

*****




# రాజేష్ మంచితనం



రచన: టి. సతీష్, (10 వ త.), ప్రకృతి బడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.

కొండ కోనల మధ్య, మారుమూల ప్రాంతంలో పేరుకు తగ్గట్టుగానే ప్రశాంతంగా ఉండేదా పల్లె. పేరు శాంతిపురం. పాడి పశువులతో, పంటలతో అలరారే ఆ గ్రామంలోకి ఎక్కడినుండి వచ్చిందో, వచ్చిందొక దొంగ కుటుంబం.

మల్లన్నకు చిన్ననాడే వంట బట్టిన దొంగతనాలు, అతను పెద్దయ్యేసరికి అతనిలో స్థిరపడిపోయాయి. మల్లన్న భార్య, కూతురు, కొడుకు మాత్రం పాపం, మంచివాళ్ళు. అయితే భార్యా బిడ్డలు ఎంత వారించినా మల్లన్న మాత్రం తన అలవాటును మానుకునేవాడు కాదు.

ఒకనాడు మల్లన్న ఆ ఊరి దేవాలయాన్నే దోచాలనుకున్నాడు. అందరూ నిద్రపోతున్న సమయంలో వెళ్ళి గుడి తలుపులు పగలగొట్టి, విగ్రహంమీది నగలతో సహా







సింహం అతన్ని చూడగానే ఎంతో సంతోషపడ్డది. అతనికి అడవంతా తిప్పి చూపించి, అతను వెళ్తూండగా ఒక వజ్రపుటుంగరాన్ని బహుమానంగా ఇచ్చింది.

మంచిమనిషి నగరంలోకి వెళ్లి మంగలి గురించీ, కంసాలి గురించీ వాకబుచేస్తే, మంగలి ఇప్పుడు నగరానికి కొత్వాలు అయ్యాడనీ, కంసాలి రాజుగారికి దగ్గరవాడనీ తెలియవచ్చింది.

వాళ్లూ మంచిమనిషిని చక్కగా సమాదరించారు. అయితే మంచిమనిషి వారికి సింహం ఇచ్చిన వజ్రపుటుంగరం చూపించగానే వాళ్లు అతన్ని రాజుగారి సైనికులకు పట్టించారు.

రాజుగారికి ఒక కుమార్తె ఉండేది. కొద్ది రోజులక్రితమే ఆమె అడవిలోనికి వెళ్లి ఇక తిరిగి రాలేదు. ఆమె జాడ తెలియజేసిన వారికి, లేదా ఆమె ఆభరణాలు వేటినైనా తెచ్చి ఆమె గురించిన సమాచారం కనుగొనటంలో సాయం చేసినవారికి గొప్ప బహుమానాన్ని ఇస్తానని రాజుగారు ప్రకటించి ఉన్నారు.

ఇప్పుడు మంగలి కొత్వాలు అయినప్పటికీ మంచిమనిషిని దయతో చూడక, చెరసాలలో పెట్టి హింసలపాలు చేశాడు.

ఆ ఉంగరం తనకు సింహం బహుమానంగా ఇచ్చిందనీ, తనేపాపం ఎరుగననీ ఎన్ని విధాలుగా చెప్పినా అతను అర్థం కానట్లే వ్యవహరించాడు.

ఇక అతనినెవరు నమ్ముతారు? అతనే తన కుమార్తెను చంపి ఉంగరాన్ని అపహరించాడని రాజుగారు నమ్మారు. శిరచ్ఛేద శిక్ష విధించారు.

ఇంకా రెండు రోజుల్లో శిక్ష

కడుపు నకనకలాడుతూండాలి" అని.

"లేదు లేదు. నేను నిన్నేమీ చేయనని మాట ఇస్తున్నాను. నమ్మకం ఉంచు. దయచేసి నాకు సాయం చెయ్యి" అని ప్రాధేయపడింది సింహం.

దగ్గర్లో పెరుగుతున్న తీగల్ని మోకుల మాదిరి అల్లి, మంచి మనిషి సింహాన్ని బావిలో నుంచి బయటికిలాగాడు.

సింహం అతన్ని తినలేదు. "మా గుహ దగ్గరికి రా, ఎప్పుడైనా. నీకు ఏమైనా ఇద్దామని ఉన్నది నాకు. అయితే నేను వెళ్లే ముందు నీకొక సలహామాత్రం ఇచ్చిపోతాను. ఈ ఇద్దరు మనుషులకూ మాత్రం సాయం చేయకు. వీళ్లు మంచి వాళ్లుకాదు" అని చెప్పి, అది సంతోషంగా వెళ్లిపోయింది.

అప్పుడు పాము అతన్ని వేడుకున్నది; తననూ బయటికి తీసి పుణ్యం కట్టుకొమ్మన్నది. మంచి మనిషి "అమ్మో, నాకు పాములంటే భయం" అన్న మీదట, అది కూడా అతనిని ఏమీ చేయనని ప్రమాణాలు చేసింది.

మనిషి పామునుకూడా బయటికి లాగాడు. "ఏ సహాయం అవసరమైనా నన్ను తలుచుకో" అని పడగ ఊపుకుంటూ సంతోషంగా వెళ్లిపోయింది పాము.

వెళ్లేముందు బావిలో పడి ఉన్న కంసాలినీ, మంగలినీ మాత్రం బయటికి లాగవద్దని హెచ్చరించి మరీ వెళ్లింది.

కానీ, కంసాలి, మంగలీ తమనుకూడా బయటికి లాగమని ప్రాధేయపడితే, మంచి మనిషి కాదనలేకపోయాడు. "వాళ్లూ నాలాగా మనుషులే కదా" అనుకున్నాడు.

మోకుల్ని ఇంకా బలంగా అల్లి బావిలోకి వదిలితే, వాళ్లిద్దరూ వాటిని పట్టుకొని పైకి వచ్చారు. వాళ్లూ అతనికి ధన్యవాదాలు తెలియజేసుకొని, తమ నగరానికి వచ్చినప్పుడు తమను తప్పకుండా కలవమని ఆహ్వానించారు.

అతను చేసిన సాయానికి ప్రతిగా తామూ ఏదైనా సాయం చేస్తామని మాట ఇచ్చారు.

తన యాత్రలు ముగించుకొని తిరిగివస్తూ ఆ మంచిమనిషి అడవిలో సింహాన్ని కలిశాడు.





ఆలయంలోని విలువైన వస్తువులన్నింటినీ దోచుకొని ఇంటికి తీసుకొచ్చాడు. వాటిని చూసిన భార్య వణికిపోయింది. ఈపని దైవద్రోహమేకాక, తమను నమ్మి ఆశ్రయమిచ్చిన గ్రామానికే ద్రోహమనీ, వాటిని తిరిగి ఇచ్చెయ్యమనీ మల్లయ్యను వేడుకున్నది.

కానీ మల్లన్న వినలేదు. అయితే ఎలాకనుక్కున్నారో, ఏమో తెల్లవారేసరికి గ్రామాధికారీ, గ్రామంలోని యువకులూ అనేకమంది మల్లన్న ఉండే ఇంటికి వచ్చారు.

ఇల్లంతా సోదా చేసేసరికి దాచిన నగలన్నీ బయటపడ్డాయి. ఆనాడు గ్రామస్థులు కొట్టిన దెబ్బలకు మల్లన్నతోపాటు, అతని భార్య, కూతురు కూడా చనిపోయారు!

మల్లన్న కొడుకు రాజేష్ ఆ సమయానికి అడవిలో ఉన్నాడు. అందువల్ల అతను గ్రామస్థుల చేతుల్లో పడలేదు. అతను వెనక్కి వచ్చేసరికి, గ్రామస్థుల కోపం చల్లారింది.

అయితే ఇప్పుడు రాజేష్ కు గ్రామంలో ఆదరణ కరువైంది. అందరూ అతన్ని చూసి ముఖం తిప్పుకుంటున్నారు. తోటి పిల్లలంతా 'పిల్ల దొంగ' అని ఎగతాళి చేస్తున్నారు.

రాజేష్ వేరే ఊరికి వలస పోదామనుకున్నాడు గానీ, బడి పంతులు రామనాధంగారు 'నువ్వుఏమీ తప్పు చేయలేదు గద రాజేష్? మరి నువ్వెందుకు భయపడి పారిపోవాలి?' అన్న మీదట, ఎన్ని కష్టాలనైనా ఎదుర్కొని ఆ ఊరిలోనే ఉండాలని నిశ్చయించుకున్నాడు రాజేష్.

రెండు సంవత్సరాలు గడిచేసరికి, రాజేష్ మంచితనం క్రమంగా ఊళ్ళోవాళ్ళందరికీ తెలియవచ్చింది. ఇప్పుడు ఎవరైనా అతన్ని 'పిల్ల దొంగ' అన్నాకూడా అతను ఏమీ అనకుండా ఉండగల్గుతున్నాడు. రెండు చేతులు కలిస్తేనే కద, చప్పట్లు మ్రోగేది? రాజేష్ ఏమీ అనకపోవటంతో అతన్ని తిట్టినవాళ్లే తగ్గిపోవాల్సి వస్తున్నది.

ఇలా ఉండగా ఒకసారి, దాపులనున్న అడవిలోంచి పులి ఒకటి, శాంతిపురం మీద పడటం మొదలుపెట్టింది. సాయంకాలం తరువాత ఒంటరిగా పోయేవాళ్ళు ఎవరైనా సరే, పులి బారిన పడుతున్నారు.

ఆ పులిని గురించి ప్రభుత్వం వారికి తెలియ పరచినా కూడా ఫలితం లేకుండా ఉన్నది. శాంతిపురం అంతా అశాంతితో నిండిపోయింది. ఊరిని ఎలాగైనా పులి బారినుండి కాపాడాలనుకున్న రాజేష్ గ్రామపెద్ద దగ్గరకు వెళ్ళి, "అయ్యా, మన ఊరిని పట్టి పీడిస్తున్న పులిని చంపేందుకు నాకు అనుమతివ్వండి" అన్నాడు.

"పులి అంటే పిల్లి అనుకున్నావా, పిల్లాడా? పిచ్చి పిచ్చి ఆలోచనలు మాని, పో, యిక్కడినుండి!" అన్నాడు గ్రామపెద్ద. "అయ్యా, నావాళ్ళంటూ నాకిప్పుడెవ్వరూ లేరు. తప్పుడు పనులు చేసిన మా నాన్న తన చావును తానే కొనితెచ్చుకున్నాడు. ఇప్పుడు నేను చనిపోయినా బాధపడేవాళ్ళెవ్వరూ లేరు. అందుకని నాకు ఈ అవకాశం ఇవ్వండి, ఇలాగైనా మా కుటుంబం మీద పడిన మచ్చను తుడిచివేస్తాను నేను" అని వెళ్ళిపోయాడు రాజేష్.

ఆనాటి మధ్యాహ్నం అతనొక గునపం, పార తీసుకొని అడవి దాపులకు వెళ్ళాడు. సాయంత్రం వరకూ శ్రమిస్తే లోతైన గుంత ఒకటి తయారైంది. గుంతపైన సన్నటి కొమ్మలు, ఆకులు పరచి, వాటి అంచున కూర్చున్నాడు రాజేష్, ధైర్యంగా.

సాయంత్రం అవుతుండగానే ఆహార సంపాదనకు బయలుదేరింది పులి. అది రాజేష్ ను చూసిన క్షణంలోనే అతనూ దాన్ని చూసి, తేలికగా గెంతి గుంతమీద నిలబడ్డాడు చేతిలో గునపం పట్టుకొని.

పులి భయంకరంగా గర్జిస్తూ అతని మీదికి దూకగానే అతను మెరుపు వేగంతో వెనక్కి గెంతాడు. పులి సూటిగా వచ్చి గుంతలో పడిపోయింది. ఇక అది పెద్దగా గర్జిస్తూ గుంత పైకెక్కేందుకు ప్రయత్నిస్తుంటే, రాజేష్ గునపంతో దాన్ని గాయపరచటం మొదలెట్టాడు. ఆ గర్జనలు ఊరంతా ప్రతిధ్వనించాయి.

ఊళ్ళో జనాలంతా 'ఏమౌతున్నదో' అని ఒక్కరొక్కరుగా అక్కడికి చేరుకున్నారు. అందరూ కలిసి ఆ పులిని మట్టుపెట్టారు.

ప్రతి ఒక్కరూ రాజేష్ ధైర్యాన్ని, తెలివిని,







# కృతఘ్నత

*మూలం:* 'Folktales From India' by A.K. Ramanujan (Penguin Books, 1993) లోని 'Grateful Animals, Ungrateful Man' అనే కథ.

*అనుసరణ:* నారాయణ, కొత్తపల్లి బృందం.

ఒకసారి, మంచిమనిషి ఒకడు ఒక అడవి దారిన పోతున్నాడు. మధ్యలో దాహంవేసి వెతుక్కుంటే అతనికో పాడుపడ్డ బావి కనిపించింది.

అతను లోపలికి తొంగిచూడగా దానిలో నుండి "రక్షించు! కాపాడు" అని అరుపులు వినవస్తున్నాయి. ఒక సింహం, ఒక పాము, ఇంకా ఇద్దరు మనుషులు అందులో పడి, బయటికి రాలేక అరుస్తున్నారు, ఆర్తిగా.

సింహం అన్నది "నాకు సాయం చెయ్యి. నన్ను బావిలోంచి బయటికి తీయి. నీ మేలు మరువను" అని.

"అమ్మో! `సింహం' అనుకుంటేనే నాకు వణుకు పుడుతున్నది. నిన్ను బయటికి తీస్తే నువ్వు ఊరుకుంటావా? నన్ను తప్పక తినేస్తావు. అందులోనూ బావిలోపడి నీకు

రాజమ్మకి ఏమి జవాబివ్వాలో తెలిసేదికాదు. "నన్నడిగితే నేనేం చెప్పాలి తల్లీ! నువ్వడిగేదేదో ఆ కరివేపాకు చెట్టునే అడుగు!" అన్నదామె చివరికి.

చిన్నారి కరివేపాకు చెట్టు దగ్గరకు వెళ్లి "చెట్టూ, చెట్టూ! రోజూ నీ కొమ్మలు విరుస్తున్నాం, నీకు బాధ కలగటంలేదా?" అని అడిగింది.

"బాధగానే ఉంటుంది చిన్నారీ! కానీ నన్ను జాగ్రత్తగా చూసుకునే నువ్వూ, మీ అమ్మా కూడా బ్రతకాలిగదా? నేను కొంచెం కష్టపడినాగానీ, మీరు సుఖపడుతున్నారని నాకు సంతోషంగా ఉంటుంది. అందుకే మీరు నా కొమ్మ ఒకటి విరిస్తే నేను నాలుగు కొమ్మలు వేసి అందిస్తున్నాను. నా ఆకులు మీ ఆహారంలో రుచినిస్తూ, ఔషధ గుణాలనందిస్తూంటే, ఎండిన నా కొమ్మలు మీ పొయ్యిలో మంటనిస్తుంటే నా వాళ్ళకు నేను ఉపకరిస్తున్నానని తృప్తి కలుగుతుంటుంది" అన్నది కరివేపాకు చెట్టు.

చిన్నారికి పెద్దగా అర్థం కాలేదుగానీ, ప్రక్కనే నుంచుని వింటున్న రాజమ్మకు 'ఇతరులకోసం జీవించటం' అంటే ఏమిటో అర్థమైంది.

*****

జోకు

## పలికిన చిలక

**చిలకలు అమ్మేవాడు:** రండి బాబూ రండి, చిలకలు కొనండి.

**రాముడు:** నీచిలకల ప్రత్యేకతలు ఏమిటయ్యా?

**వ్యాపారి:** చూడండి బాబూ, ఈ చిలకను చూడండి. బాగా మాట్లాడుతుంది. ఇంకా తన కుడి కాలుతో మీకు నమస్కారం కూడా చేస్తోంది చూడండి నా బంగారు చిలక.

**రాముడు:** మరి ఎడమ కాలితో నమస్కారం చేయమను చూద్దాం.

**చిలకలమ్మేవాడు:** చూడండి! ఎడమ కాలితో కూడా నమస్కారం చేస్తోంది.

**రాముడు:** సరే మరి, రెండు కాళ్లతోనూ నమస్కారం చేయమను చూద్దాం?

**చిలక :** రెండు కాళ్లూ ఎత్తితే పడిపోతానురా వెధవా!!!

(సతీష్, (9 వ త.), ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి.)





ఊరిపట్ల అతనికున్న అంకితభావాన్ని ప్రశంసించారు. పులిబారినుండి గ్రామాన్ని కాపాడిన రాజేష్ సాహసబాలుడయ్యాడు. ఊరిలో పిల్లలందరికీ ఆదర్శప్రాయుడయ్యాడు.

పెద్దయిన తరువాత ఆ రాజేషే నిజాయితీ గల పోలీస్ ఆఫీసరుగా ఎదిగి అందరి మన్ననలూ పొందాడు.

*****

జోకు

## మాలూం నహీ సాబ్!!

ఒక విదేశీయుడు భారతదేశ పర్యటనలో భాగంగా హంపికి వెళ్ళి, అక్కడి శిల్ప సందను చూసి చాల సంతోషపడ్డాడు. ఎదురైన ఒక మనిషిని అడిగాడు "ఇవన్నీ ఎవరు కట్టించారు"ని. అవతలి మనిషి ముస్లిం. అతనికి అతడేమడిగాడో అర్థం కాక 'మాలూంనహీసాబ్' అని జవాబిచ్చాడు. ఇంగ్లీషాయన అనుకున్నాడు వాటి నిర్మాత 'మాలూం నహీ సాబ్' అని.

హంపి చూడటం అయ్యాక ఇంగ్లీషాయన హైదరాబాద్ వెళ్లాడు. అక్కడ చార్మినార్ ని చూశాక "ఇదెవరు కట్టించారు"ని అక్కడున్న ఓ తాతనడిగాడు. ఆ తాత కూడా ముస్లిమే. ఇంగ్లీషాయన ఏమడిగాడో ఆ తాతకూ అర్థం కాలేదు. అతనుకూడా 'మాలూం నహీ సాబ్' అని జవాబిచ్చాడు. ఇంగ్లీషాయన అనుకున్నాడు "మాలూం నహీ సాబ్ " మంచి కళా పోషకుడే. అక్కడేమో హిందూ ఆలయాలు. ఇక్కడేమో ముస్లిం కట్టడం. బాగుంది బాగుంది అనుకున్నాడు. అంతలోనే ఓ శవ యాత్ర నడుస్తూ ఉన్నింది అక్కడ. కనబడ్డ ఓ మనిషిని "ఎవరది?" అని తన భాషలో అడిగాడు ఇంగ్లీషాయన. ఆ వ్యక్తి కూడా ముస్లిమే. ఆయనేమడుగుతున్నాడో అర్థంకాక "మాలూం నహీ సాబ్" అని జవాబిచ్చాడు. అయ్యో! మంచి కళాపోషకుడే! చచ్చిపోయాడు పాపం అని తను కూడా శవయాత్రలో పాలుపంచుకున్నాడు.

(సేకరణ: టి. శివకుమార్, (8 వ త.), ప్రకృతిబడి.)

*****



# పిసినారి పిచ్చమ్మ



రచన: యం.రంగారెడ్డి, (రిటైర్డు) ప్రధానోపాధ్యాయులు, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.

భర్త చనిపోయిన పిచ్చమ్మకు ఊళ్లో దంతె దూలాలతో కట్టిన ఒక పాత ఇల్లు, కొంత పొలం ఆస్తిగా సంక్రమించాయి. వాటికి తోడు నాలుగు బర్రెలు. ఈ ఆస్తితో ఆమె తన ముగ్గురు కూతుళ్లనీ పోషించుకోవాల్సి వచ్చింది.

పిచ్చమ్మకు నోటి దురుసు. దానికి పిసినారితనం తోడయ్యేసరికి ఆమె ఖ్యాతి త్వరగానే విస్తరించింది.

ఆమె తనదగ్గరున్న ధాన్యాన్నికూడా వడ్డీలకు తిప్పుతూ, కూతుళ్లు పెద్దవాళ్ళయ్యే సరికి బాగానే డబ్బులు వెనకేసింది. ఎవరైనా బాకీదార్లు సకాలానికి బాకీ చెల్లించకపోతే వారిపై యుద్ధం ప్రకటించి రగడ చేసేది పిచ్చమ్మ.

కాలం గడిచిపోతూ ఉంది. పిచ్చమ్మ ముగ్గురు కూతుళ్ళకూ వివాహం చేసింది. అందరూ బాగానే ఉన్నారు; కానీ చిన్న కూతురుకు మాత్రం ఇల్లు సరిగా జరగని పరిస్థితి.





# ఉపకారం



రచన: జయరాంరెడ్డి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.

ఒక ఊళ్లో రాజమ్మ అనే మహిళ తన కూతురు చిన్నారితో కలిసి జీవించేది. చిన్నారి రెండవ తరగతి పాప. రాజమ్మ పాపం, పేదరాలు.

జీవనం గడపటానికి ఆమెకంటూ పెద్ద ఆధారాలేమీ లేవు, వాళ్ళ ఇంట్లో ఉన్న పాత కరివేపాకు చెట్టొకటి తప్ప.

రోజూ రాజమ్మ, చిన్నారి ఇద్దరూ కలిసి కరివేపాకుచెట్టు నుండి కరివేపాకును తెంపుకొని, ఊళ్లో వీధి వీధినా తిరిగి అమ్ముకునేవాళ్ళు.

అలా వచ్చిన డబ్బుతో తమకు అవసరమైన సరుకులు తెచ్చుకుని, మిగిలిన డబ్బుల్ని హుండీలో వేసుకునేవాళ్ళు.

ఒకరోజున, చిన్నారికి ఒక ఆలోచన వచ్చింది, 'కరివేపాకు చెట్టుకు కూడా ప్రాణం ఉంది గదా? దాని కొమ్మలు విరిస్తే దానికి బాధ కలుగుతుందిగదా? మరి మనం ఇలా రోజూ కరివేపాకు కోసుకుంటుంటే ఎలాగ?' అని.

ఆపైన ప్రతిరోజూ ఆ పాప తన తల్లిని ఇదే ప్రశ్న అడిగేది.



వేడుకునేందుకు.

వెళ్తూంటే, దారిలో దానికో సున్నపుముద్ద ఎదురైంది. "ఏంటమ్మా పసుపూ, ఎటు? బయలుదేరావు?" అన్నది సున్నం, పసుపు హడావిడిని చూసి.

"దేవుడి దగ్గరికి వెళ్తున్నానమ్మా, నా రంగు మార్చేయమని అడిగేందుకు. నాకు ఈ రంగు నచ్చలేదు" అన్నది పసుపు.

"అవునా, అయితే నేనూ వస్తాను నీ వెంట. నాకూ ఈ రంగు నచ్చలేదు. మార్చమని అడుగుతాను నేనున్నూ!" అని సున్నం పసుపు వెంట బయలుదేరింది.

మధ్యదారిలో చాలా చోట్ల అవి రెండూ ఒకదానికొకటి సాయం చేసుకున్నాయి. కొన్నిచోట్ల సున్నం పసుపుచేయి పట్టుకొని పైకిలాగింది. కొన్ని చోట్ల పసుపు సున్నాన్ని కాపాడింది. రెండూగమనించలేదు రెండింటి చేతులూ ఎర్రగా మెరవటం మొదలెట్టాయి.

అయితే అవి రెండూ ఇంకా దేవుడి దగ్గరికి చేరకనే పెద్ద వాన మొదలైంది! తలదాచుకునే చోటులేదు పసుపుముద్ద ఆ వానకు తట్టుకోలేక పగిలిపోతున్నది.

తోటిదాన్ని కాపాడదామని, సున్నం తన చొక్కాలోనే పసుపును దాచుకొని కాపాడింది. బయటికి వచ్చిన తర్వాత చూస్తే, పసుపు, సున్నం రెండూఎర్రబారాయి పూర్తిగా!

ఒక్కసారి అవి రెండూ ఒకరి ముఖాన్నొకటి చూసుకుని, సంతోషంగా నవ్వాయి. ఆపైన, ఏదో అర్థమైనట్లు, వెనక్కి తిరిగి ఇంటిదారి పట్టాయి తమ రంగులు మారే మార్గం చూపిన దేవుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ.

*****





ఆమె భర్త ఒక రోజున భార్యతో "మన ఇల్లు జరగటం కష్టంగా ఉన్నది. మీ అమ్మ బర్రెల్ని బాగానే పెంచుతోంది గద, ఇంకా? పోయి, మనకు ఒక బర్రెనిమ్మని అడగరాదూ?" అన్నాడు.

"నేను వెళ్ళను. మా అమ్మ ఇవ్వదు. నువ్వే వెళ్ళి అడుగు కావాలంటే" అన్నది భార్య. "సరే, చూద్దాం" అని పిచ్చమ్మ అల్లుడు ఒకరోజు పనిగట్టుకొని అత్త దగ్గరికి వెళ్ళి, తమ పరిస్థితిని వివరించి, ఒక బర్రెని ఇమ్మన్నాడు.

అత్త ఇరుకున పడింది. ఇవ్వటం ఇష్టం లేదు; అలాగని ఇవ్వకపోతే అల్లుడు నొచ్చుకుంటాడాయె! అందుకని ఆమె తెలివిగా ఒక బక్క చిక్కిన ముసలి బర్రెను అల్లుడికి తోలించింది.

దాన్ని చూసేసరికి అల్లుడికి అత్త నైజం అర్థమైంది. అయినా చేసేదేమీ లేదుగనక, అతను, అతని భార్యా దాన్నే జాగ్రత్తగా సాక్కొని బ్రతుకు వెళ్ళదీయసాగారు. అనుకున్నట్లుగానే ఆ ముసలి బర్రె ఓరోజున అకస్మాత్తుగా చనిపోయింది. అల్లుడు ఆ బర్రె తాలూకు చర్మాన్ని సిద్ధం చేయించుకొని, పొరుగూరి సంతలో అమ్మేందుకు తీసుకువెళ్ళాడు. కానీ అతని రాతకొద్దీ ఆ చర్మాన్ని కూడా ఎవ్వరూ కొనలేదు. సాయంత్రం వరకూ వేచి చూసి, అల్లుడు ఆ చర్మాన్ని వాపసు తీసుకొని, సొంతఊరికి బయలుదేరాడు. దారి మధ్యలోనే చీకటిపడింది; దానికితోడు చిన్నగా వర్షం మొదలైంది!

చేసేదేమీ లేక, దారి ప్రక్కనే చిన్న పాడుపడిన గుడి కనబడితే, చర్మాన్ని ఆ గుడిపైన పెట్టి, తను ఓ మూలగా చీకట్లో నక్కి కూర్చున్నాడు అల్లుడు. అర్థరాత్రి అయ్యింది, వర్షం ఆగిపోయింది.

ఆ సమయంలో ఎవరో ముగ్గురు వ్యక్తులు ఒక మూటతో పరుగెత్తుకొని వచ్చి, దాన్ని గుడి లోపలికి గిరాటు వేసారు. అరవబోయిన అల్లుడు 'వాళ్లెవరో'నని నోరు నొక్కుకొని కూర్చున్నాడు. వచ్చిన దొంగలు కూడా ఏమీ మాట్లాడకుండా నిశ్శబ్దంగా కూర్చుండిపోయారు దగ్గర్లోనే.

అంతలో వర్షం మళ్ళీ మొదలైంది.

దేవాలయం పైన ఉంచిన చర్మం బాగా ఎండి ఉన్నది. పెద్ద పెద్ద వానచినుకులు దాని మీద పడినప్పుడల్లా అది "ఢం ఢం" అని శబ్దం చేస్తున్నది. పరాకున ఉన్న దొంగలు హఠాత్తుగా ఆ శబ్దం విని అది డప్పుల శబ్దమేననుకున్నారు.

'అంటే ఊరి జనాలు ఒక్కటై, డప్పులు వాయించుకుంటూ దేవాలయానికి వస్తున్నారన్న మాట!' అలా అనుకొని వాళ్ళు చేతికందిన సామాన్లు పట్టుకొని పరుగు లంకించుకున్నారు. ఆ హడావిడిలో వాళ్ళ డబ్బు మూట అక్కడే ఉండిపోయింది!

మూలన దాగిఉన్న అల్లుడు వెంటనే ఆ సంచిని తీసుకొని ఇల్లు చేరుకున్నాడు. ప్రశాంతంగా నిద్రపోయి లేచి, తెల్లవారగా తన భార్యను లేపి, వాళ్ళ తల్లిగారింటి పోయి సేరు తీసుకురమ్మన్నాడు. బంగారు నాణాలు కొలవాలిగద!

కూతురు పిచ్చమ్మ ఇంటికి వెళ్ళి సేరు ఇమ్మంది; కానీ, 'ఊరికే అలా సేరు ఇచ్చేస్తే ఎలాగ?' అని పిచ్చమ్మ దాని అడుగుకు కొంచెం చింతపండు అతికించి ఇచ్చింది.

అల్లుడు ఆ సేరుతో బంగారు నాణాలు కొలవగా ఒకటి రెండు నాణాలు ఆ చింతపండుకు అతుక్కుపోయాయి. చూసుకోని అల్లుడు పాపం, దాన్ని పిచ్చమ్మకు తిరిగి పంపించాడు. మరునిముషంలో పిచ్చమ్మ అల్లుని గడపలో ప్రత్యక్షమైంది.. అన్ని డబ్బులు ఎలా వచ్చాయని అడిగేందుకు.

"అయ్యో ఏం చెప్పాలత్తా! నువ్విచ్చిన బర్రె చనిపోయిన సంగతి తెలుసుకదా, నీకు? దాని చర్మాన్ని పట్నం సంతలో చిల్లరగా అమ్మానా? చర్మానికి రేటు బాగా ఉందట, ఇన్ని డబ్బులొచ్చాయి" అన్నాడు అల్లుడు గడుసుగా.

ఆశపోతు పిచ్చమ్మకు ఊపిరి ఆగలేదు. ఆమె వెంటనే తన వద్ద మిగిలిన బర్రెలన్నింటినీ కసాయికిచ్చేసి, తడి చర్మాలనే పట్నం సంతకు తీసుకెళ్ళింది. ఆనాటి సంతంతా వాటి కంపుతో నిండిపోయింది. జనాలందరూ కూడబలుక్కుని, ఆమెను వాటంగా తిట్టి, సంతనుండి తరిమేశారు. ఉన్న బర్రెలూ ఊడిన పిచ్చమ్మ లబోదిబోమన్నది. *****



కొత్తపల్లి అక్టోబరు 2009



# దేవుడు విన్నాడు!

రచన: నారాయణ, కొత్తపల్లి బృందం.

ఒకసారి ఒక పసుపుముద్దకు తన రంగంటే అసహ్యం వేసింది. "ఏంటి, ఈ రంగు? ఎప్పుడూ పచ్చగానేనా? తను ఎంచక్కా వేరే రంగుకు మారిపోతే ఎంతబాగుండును?" అనుకున్నదది.

కానీ అలాంటి అవకాశమే కనబడలేదు. మంచి రంగులు ఏవి కనబడ్డా వాటిని తెచ్చి తనపైన పూసుకునేదది. అయితే అవన్నీ రాలిపోయేవి, కారిపోయేవి తప్ప నిలిచేవి కావు.

అప్పుడు అది దేవుని దగ్గరకు బయల్దేరింది తన రంగు మార్చమని